## విద్యార్థులకు ప్యాడ్‌లు పెన్నులు పంపిణి




**వాస్తవ నేస్తం,తలమడుగు:** మండలం అర్లి కే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం పాఠశాల పూర్వ విద్యార్థి, వివేకానంద యూత్ అధ్యక్షులు పోతాగంటి ఉషన్న తమ కుమారుడు అద్విక్ పుట్టినరోజు పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్, పెన్నులు పంపిణి చేశారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... తను చదువుకున్న పాఠశాలకు, విద్యార్థులకు సహాయం చెయ్యాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం కుమారుడి పుట్టినరోజున ఇటువంటి కార్యక్రమాలు చెయ్యడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్,అశోక్,దత్తాత్రి రెడ్డి సుదర్శన్,ప్రశాంత్ రెడ్డి,వెంకన్న, అనీష్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



**వాస్తవం నేస్తం,ఇచ్చోడ:** 18 ఏళ్లు పైబడిన వారంద రూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఇచ్చోడ డిప్యూటీ తాహసీల్దార్ జాదవ్ రమేష్ అన్నారు. 15 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రభుత్వ సెకండరీ పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బందితో ప్రతిజ్ఞ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ దానిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఓటు వేయడం అమూల్యమైన హక్కు మాత్రమే కాదు, మన కర్తవ్యం కూడా అని మర్చిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హుస్సేన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ జోషి, ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు రమణ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ప్రజాస్వామ్యం పై అవగాహనా ఉండాలి

**పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహన పాల్గొన్న తహసీల్దార్,ఎంపీడీఓ**




**వాస్తవ నేస్తం,తలమడుగు:** ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదిన జాతీయ ఓటర్ల దినోత్సవంను జరుపుకుంటామని ఈ రోజున ఓటు హక్కుపైనా, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టిందని ఎమర్వో రాజ్ మోహన్ ఎంపీడీఓ శేకర్ అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్బంగా విద్యార్థుల తో కలసి ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ 2011 జనవరి 25 నుండి కమిషన్ ఫౌండేషన్ రోజును గుర్తించగా అప్పటి మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అధ్యక్షతన భారత కేంద్ర మంత్రిమండలి సమావేశంలో ఈ చట్టం అమలుకు ఆమోదం లభించిందని 18 సంవత్సరాల వయసున్న కొత్త ఓటర్లు ఎన్నికల రికార్డుల్లో పాల్గొనడానికి తక్కువ ఆసక్తిని చూపిస్తున్నారు కొన్ని సందర్భాల్లో 25 శాతానికి తగ్గిపోవడంతో సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జనవరి 1 నాటికి 18 ఏళ్ల వయస్సు అర్హతగల ఓటర్లు గుర్తించడానికి భారత ఎన్నికల కమిషను ఏర్పాటు చెయ్యగా ప్రతి సంవత్సరం జనవరి 25న వారి ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డు అందచెయ్యాలనే ఈ చొరవ యువతకి సాధికారత వారి బాధ్యతలను నిర్వర్తించటానికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకట్రావ్, ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## యువకులు ఓటు హక్కు కలిగి ఉండాలి




**వాస్తవం నేస్తం,భీంపూర్:** 18 ఏళ్లు పైబడిన వారందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని భీంపూర్ డిప్యూటీ తహశీల్దార్ హరిదాస్ అన్నారు..15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం భీంపూర్ మండల కేంద్రంలో స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.. ఉపాధ్యాయులు,విద్యార్థులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ దానిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు...ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రామ సభలు...

## నాలుగు పథకాలకు దరఖాస్తుల వెల్లువ





వాస్తవ నేస్తం,ఇచ్చోడ: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోతున్న నాలుగు స్కీంల కోసం నాలుగు రోజులపాటు నిర్వహించిన గ్రామ, సభలు మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 21 నుంచి 24 దాకా మొత్తం ఆయా గ్రామ పంచా యతీలలో గ్రామసభలు నిర్వహించారు. దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. ఇచ్చోడ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు 1709, కొత్త రేషన్ కార్డులు 3095, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 939, రైతు భరోసా కోసం ముక్ర (బీ) జీపీ లో కొత్తగా రైతు భరోసా పథకం కోసం ఇద్దరు రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో ఈ పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్న వివరాలు ఇలా ఉన్నాయి.



కోకస్ మన్నూర్ గ్రామసభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

| జీపీ | ఇండ్లు | రేషన్ కార్డులు | ఆత్మీయ భరోసా |
|---|---|---|---|
| బోరిగామ | 7 | 78 | 3 |
| దాబా (బీ) | 22 | 20 | 14 |
| దుబార్ పేట | 42 | 52 | 10 |
| జల్దా | 68 | 52 | 2 |
| జున్ని | 20 | 36 | 1 |
| కేశవపట్నం | 5 | 156 | 23 |
| ముక్ర (కే) | 64 | 25 | 7 |
| అడేగామ (బీ) | 23 | 38 | 17 |
| దాబా (కే) | 42 | 40 | 20 |
| మల్యాల | 10 | 69 | 14 |
| ఎల్లమ్మ గూడ | 5 | 51 | 152 |
| బాబ్జి పేట | 3 | 23 | |
| గేర్జం | 12 | 58 | |
| ఇచ్చోడ | 661 | 859 | 178 |
| జామిడి | 39 | 96 | 46 |
| మాదాపూర్ | 50 | 143 | 30 |
| ముక్ర (బీ) | 5 | 71 | 26 |
| నర్సాపూర్ | 55 | 225 | |
| నవేగావ్ | 80 | 68 | 31 |
| సాత్ నంబర్ | 63 | 112 | 26 |
| తలమద్రి | 29 | 66 | 13 |
| గుండాల | 25 | 76 | 61 |
| కామగిరి | 14 | 11 | 3 |
| సల్యాదా | 25 | 31 | 15 |
| చించోలి | 22 | 62 | 4 |
| డీఎన్ తండా | 2 | 35 | 2 |
| ధరంపురి | 20 | 30 | 8 |
| కోకస్ మన్నూర్ | 58 | 73 | 20 |
| సిరిచెల్మ | 139 | 178 | 85 |
| గుండి వాగు | 6 | 37 | 18 |
| అడేగామ (కే) | 73 | 167 | 103 |
| హీరపూర్ | 15 | 23 | 6 |
| మానకపూర్ | 4 | 25 | 1 |

# కమిషన్ తీసుకుని బీసీ బందు ఇచ్చిన ప్రభుత్వం బీఆర్ఎస్




**వాస్తవ నేస్తం,ఇచ్చోడ(బోథ్):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన బీసీ బందు పథకంలో కొందరు బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారుల వద్ద కమిషన్ తీసుకొని బీసీ బందు ఇవ్వడం సిగ్గుచేటని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ప్రభుత్వంపై బురద చల్లేలా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని సోనాల మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అందించేందుకు లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించే గ్రామ సభలను బోథ్ ఎమ్మెల్యే తమ కార్యకర్తలతో కలిసి గ్రామసభను అడ్డుకోవడం సరైనది కాదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నమే అని అన్నారు. గతంలో పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం సోనాల మండలంలో ఏం అభివృద్ధి చేసిందని గతంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపికలు కమిషన్లు తీసుకున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ సోనాల గ్రామ అధ్యక్షులు చెట్లపెళ్ళి అనిల్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి, కసిరె పోతన్న, రామయ్ రాము, కసిరె లాస్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్'తో తుల అరుణ్ కుమార్ భేటీ



వాస్తవ నేస్తం,ఆదిలాబాద్: హైదరాబాద్ లోని తెలంగాణా రాష్ట్ర క్రీడ పాధికారిత సంస్థ కార్యాలయంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిని ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. రాష్ట్ర యువతకు క్రీడా నైపుణ్యాలు పెంపొందించేలా అవగాహన కార్యక్రమాలు ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రచించాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లాలో స్థానిక క్రీడా సంబంధింత సమస్యల పట్ల చర్చించారు. సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని శివ సేన రెడ్డి తెలియజేశారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు



**వాస్తవ నేస్తం,పలిమెల:** మంథని నియోజకవర్గం పలిమెల మండలంలోనీ పలిమెల ప్రభుత్వ పాఠశాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు స్మారకార్థం చక్రవర్తి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొనీ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని శ్రీను బాబు అన్నారు. ఆరోగ్యం విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉన్న మా దృష్టికి తీసుకురావాలని ప్రజల ఆరోగ్యం విషయంలో పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తామని ప్రజలకు ఆరోగ్యం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా తెలిపారు వైద్య శిబిరం కి వచ్చిన డాక్టర్లు అదేవిధంగా చక్రవర్తి హాస్పిటల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మెడికల్ క్యాంపుకు వచ్చిన ప్రజలందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలనీ అన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ(బోథ్):** పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నిగిని గ్రామానికి చెందిన రాథోడ్ అర్జున్ (37) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసై శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో మద్యం తాగిన మైకంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. చేసుకున్నాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవం

**వాస్తవ నేస్తం,బజార్ హత్నూర్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్ మాట్లాడుతూ... ఓటు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జ్ఞానేశ్వర్ షిండే ఓటర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులందరికీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గంగాధర్, నవీన్ రెడ్డి,ప్రదీప్, అశోక్ రెడ్డి, వనజ, శ్రీనివాస్, భీమేష్, సుభాష్, రామారావు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



